Reg. No. 1118. 315499

దినపత్రికగా

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Saturday, 6-3-43 No. 296

'ఇది ధనికుల బడ్జెటు'

భారత ఎసెంబ్లీలో విమర్శలు—

ఆర్థికసభ్యుని ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, మార్చి 5:—

నేటిదినం భారత అసెంబ్లీ సభలో ఐరోపీయుపక్షనాయకుడను సర్ హెన్రీ రాబర్టుసన్ గారు బడ్జెటువర్ణ ప్రారంభించెను, యిట్లు చెప్పెను:—

ఎక్కువ ఆహారము పండించవలసినవారు వ్యవసాయ వార్లు. కనుక వారికి లాభమును పనులు చేయవలెను. వ్యవసాయమునకు సంబంధించిన వివిధసమస్యలకు యెక్కువ ప్రాముఖ్య మివ్వంగవలెను.

యుద్ధానంతరము మనకంటె యెక్కువ నష్టపడిన దేశములపై పరుకులు, యంత్రసామగ్రి యెక్కువగా కావలసియుండును. మనము గూడా మనకు కావలసినసామానులు తెప్పించుకొనవలసినచో అందుకై పునర్నిర్మాణనిధిలో ద్రవ్యము ప్రత్యేకింపవలసియుండును.

ఇప్పటికంటె ప్రజలు యెక్కువ త్యాగము చేయునట్లు కోరవలసిన దని మాపార్టీ అభిప్రాయము.

డా॥ బెనర్జీగారు

పొగాకుపన్ను కాకాఫుతముపై విధించిన పన్నులు పేదలకు భారముగానుండునని సేవనిస్టుపార్టీ నాయకుడు డా॥ పి. ఎన్. బెనర్జీగారు చెప్పిరి

'సమష్టి యుద్ధచర్యలను' వాక్యమును అయన విమర్శించి ఆర్థిక ఒడంబడిక కు భారతదేశములో ఖర్చుచేయబడిన ద్రవ్యమంతటిని భారతదేశమే భరింపవలెనను అర్థము చెప్పరాదని ఆయన చెప్పెను.

పునర్నిర్మాణ నిధి విషయమై ప్రస్తావించుచు, ఏ పరిశ్రమలను వృద్ధిచేయదలచియున్నారు, ఎట్టి యంత్రములు కొనవలచియున్నారు. వీనిని ఇంగ్లండునుండి మాత్రమే కొనవలెనా లేక యితరదేశములనుండి కొనగచ్చునా? అని బెనర్జీ గారడిగిరి.

సర్ జయుద్దీన్

మన పరిశ్రమలకు కావలసిన యంత్రసామగ్రికై అమెరికాతో పరస్పర సహాయ ఒడంబడిక చేసికొనవలెను. స్థిరత్వమేర్పరుచుటకై మిత్రమండలి దేశముల చెలామణి పత్రములకు పరస్పరసంబంధ మేర్పరుపవలెను. బ్రిటనులో పెరిగిపోయిన ద్రవ్యమును ప్రస్తుతము ఖర్చుచేయదగిన రిజర్వుగా నుంచవలెను గాని నుండు తరములవారి ఉపయోగమునకై వినియోగింపరాదు. ప్రభుత్వ సహాయము పొందుచున్న సంస్థలకు అలవెన్సులను నష్టపరచేయవలెను. అని డా॥ జయుద్దీన్ గారు చెప్పిరి.

జమ్నాదాసు మెహతా వివర్శ

జమ్నాదాసు మెహతా గారిట్లు చెప్పిరి:—

బడ్జెటు ధనికులకు లాభదాయకము. పేదలకు కావలసిన ప్రతి వస్తువుపై పన్నులు విధింపబడినవి. ఖర్చులు 100 కి 150 వంతులు పెరిగిపోగా కార్మికులకు 100 కి 10 వంతులు మాత్రము అలవెన్సులు సంగబడుచున్నవి. 'సమష్టి యుద్ధచర్యల' వల్ల భారతదేశమునకు భారము చాల హెచ్చుగానుండును శక్తినుసరించి యుద్ధ ఖర్చు పంచుకొనవలెనని ప్రెసిడెంటు రూజువెల్టు సైతము చెప్పియుండెను. బ్రిటనులో మన సొమ్ము వినియోగము విషయమై గాని, బ్రిటను-ఇండియా ఆర్థిక ఒడంబడి విషయమున గాని సభవారికి సంతృప్తి కలిగించు వాగ్దానము లేమియు ఆర్థికసభ్యుడు చేయకపోయెను.

ఆర్థికసభ్యుని వైఖరి

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 5:—

నేటి బడ్జెటు చర్చలో, పన్నులు తగ్గింపబడునను వాగ్దానమునుగాని, భవిష్యత్తు విషయమై యెట్టివాగ్దానమునుగాని భారత శాసనసభవారు ఆర్థికసభ్యుని నుండి రాబట్టలేకపోయిరి. యుద్ధానంతర పునర్నిర్మాణ నిధిలోనుంచి భారతదేశము ఒక్క బ్రిటనునుండి మాత్రమే గాక అమెరికానుండి, లేక మరేదేశమునుండి కొనుగోళ్లు చేయనీలసినను వాగ్దానమును ప్రభుత్వమువారి నుండి రాబట్టుటకు సర్ కాజీగారు చాలాప్రయత్నించిరి. కాని ఆర్థికసభ్యుడు యింకనువిషయమై నిశ్చితమగు ప్రత్యుత్తర మొసంగకపోయెను ఈసమస్య ముఖ్యముగా యుద్ధానంతర సమస్య యని ఆయన చెప్పెను.

సామ్ము విషయమై ఒక్కమాట చెప్పదగును. వస్తువులు తెప్పించుకొని వానికై ద్రవ్యము చెల్లింపని ఉపాహరణ మరెచ్చటనైనన కలదా? ఈయేర్పాటును విమర్శించుచు మీరేమి యు తెలియనివారనుచున్నారు ఈ సొమ్మనుదు బారాచేయరాదు త్వరపడి ఆనాలోచితముగా పునర్నిర్మాణ కార్యక్రమములను సాగింపరాదు.

భారతదేశరక్షణకై బహు స్వల్పధనము వినియోగింపబడుచున్నదనియు, ఈ దేశములో కొన్న సరుకులు బ్రిటను, అమెరికా బంగారు, లెండ్ లెల్లింపవలెననియు భాగ్ చంద్ సోనీగారు చెప్పిరి.

జమ్నాదాసుమెహతా వివర్శ

జమ్నాదాసు మెహతా గారు తీవ్రముగా విమర్శించిరి. బడ్జెటు ధనికులకు లాభదాయకమని యు, పేదలకు కక్కిచ్చేటులు కనుపించుచున్నట్లు ఆర్థికసభ్యుడు పేదలను పన్నాడుచున్నవనియు మెహతా గారనిరి. (నవ్వు) ఆర్థికసభ్యుడు చేయుచున్న పనులన్నియు సభవారి ఎరుకలేకుండ చేయబడుచున్నవనిగూడ మెహతా గారనిరి.

రెయిస్ మెహ్ గారు సమర్థతతో ప్రత్యుత్తర మొసంగెనుగాని, పన్నులను రద్దించుటకు ఆయన వాగ్దానము చేయలేదు. బ్రిటనులో మన సొమ్ము వినియోగము విషయమై గాని, బ్రిటను-ఇండియా ఆర్థిక ఒడంబడి విషయమున గాని సభవారికి సంతృప్తి కలిగించు వాగ్దానము లేమియు ఆర్థికసభ్యుడు చేయకపోయెను.

శత్రువుకు నష్టమే!

—(*)—

కాని మనకు లాభంకలుగలేదు

లండను, మార్చి 5:—

బిస్మార్కు బాకా యుద్ధం ఫలితాలు గూర్చి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

న్యూయినీలో విశేషముగా నేవలు యుద్ధసామగ్రి దింపటానికి పెద్ద యెత్తున జపానీయులు గావించిన ప్రయత్నములను భగ్నపరచినంత మాత్రమున ఆస్ట్రేలియాకు నండయాత్ర భయం తొలగెనని అనకోరాదు. శత్రువుకు యీ పరాజయం కలుగుటవల్ల శత్రువు ప్రయత్నములు కార్యక్రమము తాత్కాలికముగా కొంత తారుమారైనదని మాత్రమే అనదగును.

శత్రుబలం

శత్రువుకు 22 నావలు 15 వేల జనులు 59 విమానాలు నష్టమైనప్పటికి మిత్రమండలికి ఎట్టి ప్రదేశము లాభించలేదు. పైరుతి పెసిఫికులో జపానీయులు ఆక్రమించియున్న న్యూగినీ భాగములందు విశేషసంఖ్య జపానీయసేనలు సిద్ధముగానున్నవి. రాబాలులో వారికి ఎక్కువ సంఖ్యనావలు యున్నవి. మూడురోజులలో జపానీయులు నష్టపడ్డ విమానాలసంఖ్య వారికిగల విశేషసంఖ్యలో ఒక చిన్న అంశముకూడా కాజాలదు. మిత్రదేశాలవారికి విమానాల బలాధిక్యత యున్నదని అనకోవము అవివేకము. శీఘ్రముగనో తరువాతనో శత్రువు తన సర్వబలమును సేకరించుకొని మళ్ళీ రాగలదు. అట్టి సమయమున శత్రువును ప్రతిఘటించుటకు మనము సిద్ధముగా నుండవలెను. జపానును ఆస్ట్రేలియానుండి మారముగా నుంచుటకు విమానబలాధిక్యతయే ముఖ్యాంశము.

జపానునావల నష్టం

పెరల్ హార్బరు దాడి జరిగినప్పటినుండి 151 జపానీయనావలు ముంచబడెనని అమెరికా ప్రచారశాఖ యీవారాళ ప్రకటించెను. బిస్మార్కుసముద్ర యుద్ధఫలితముగా జపానీయులకు కలిగిన నష్టాలు కూడా యీ మొత్తంలో చేర్చబడెను.

వీటిలో 73 డిస్ట్రాయర్లు 28 యితర యుద్ధనావలు బహుశా మునిగెను. 189 నావలు బహుశా చెడిపోయినవి. ముంచబడ్డనావలు లేదా ముంచబడ్డట్లుగాని చెడినట్లుగాని ఎంచబడిన నావల నికరమొత్తం 368. యుద్ధనావలు కానట్టి జపానీయనావలు 251 ముంచబడెను. బహుశా మునిగెనని ఎంచబడ్డ నావలసంఖ్య 251. నాశమైన నావలు 193 నికరమొత్తం 695. జపానీయులకు నష్టమైన అన్నిరకాల నావల నికరమొత్తం 1063 అయియుండగా అమెరికాకు 71 యుద్ధనావలు మాత్రమే నష్టమయ్యెను. అందు 22 డిస్ట్రాయర్లు యుండెను. 13 నావలు తిరిగి రాలేదు.

గాంధి ఆరోగ్యస్థితి

—(:)—

సంతృప్తికరంగ వున్నదని డాక్టరుల ప్రకటన

బొంబాయి, మార్చి 5:—

గాంధిగారి ఆరోగ్యస్థితిగూర్చి డాక్టరులు తెలిపిన అభిప్రాయమును బొంబాయి ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు:—

"నేడు మధ్యాహ్నము వరకును గాంధిగారి స్థితి సంతృప్తికరముగా నున్నది. గాంధిగారు ఉల్లాసముగా నున్నారు"

నారాంజపండు - మేకపాలు

పూనా, మార్చి 5:—

మహాత్ముడు మొన్న పొద్దున్న నిరాహారదీక్షను వదలెను. మొన్నటినుండియును ప్రతిదినమును ఫలరసమును గ్లూకోసును తేనెను నీళ్లను కలిపి త్రాగుచున్నాడు. దీక్షను వదలినమ్మట నేడు మూడవరోజు. మహాత్ముడు నేడు మొదటిసారి వక బత్తాయిపండు తొనలను తినెను. మేకపాలను కొద్దిగా త్రాగెను. మహాత్ముడు చాలా ఉల్లాసముగాను ఉత్సాహముగాను వున్నాడు. మహాత్ముడు మొన్నను నిన్నను పట్టిని కలిగించునట్టి ఆహారమును తినుటవలన మహాత్మునకు కొద్దిగా బలముకూడా కలిగినది.

దేవదాసు గాంధి

మహాత్ముని కుమారుడు దేవదాసు గాంధిగారు నేడు ఆగాఖానుమందిరమునకు వచ్చి మహాత్ముని చూచిరి. కొన్నిగంటల నేపు మహాత్ముని చెంత నుండిరి.

డాక్టరు సుబ్బరాయనుగారి ప్రకటన

మదరాసు, మార్చి 5:—

భారతీయులయొక్కయు విశ్వమానవ కోటియొక్కయు అదృష్టమువలనను భగవదనుగ్రహమువలనను మహాత్ముని దీక్ష నిరపాయకరముగా ముగిసినది. "భారతీయుల అయికమత్యమునకు మహాత్ముడ్డా కక్కడే ముఖ్యచిహ్నముగా నున్నాడు" అని పంజాబు యూరోపియనుల సంఘము అధ్యక్షుడు సర్ విలియం రాబర్ట్సుగారు స్తుతింపగలిగిరి.

"మహాత్మునకు వక ఆశయమున్నది మహాత్ముడు విశ్వమాన కోటికి సత్యమును అహింసను గురించిన సందేశము నొసగెను. ప్రపంచములో ప్రజలందరును కూడా సత్య నిరతులు గానుండి సంపూర్ణమైన అహింసా వ్రతమును పూనజాలకపోయినచో దానికి మానవ స్వభావములోని దౌర్బల్యమే కారణము గనుక మహాత్ముని ఆశయములో లోపమున్నదనుటకు వీలులేదు." అని లండనులో పనుక జనరలు స్మట్సుగారు తెలిపిరి, 25 యేళ్లనుండి మహాత్ముడు యిండియా రాజకీయములలో ప్రధాన నాయకుడుగానుండెను. ఇపుడు సజీవులుగానున్న భారతీయులలో మహాత్మునితో పోల్చదగినవారు మరొకరు లేరని అందరునుకూడా అంగీకరించియే యున్నారు.

మహాత్ముడును భారత కాంగ్రెసు కార్యసంఘసభ్యులును కలిసి ఆలోచించుట కిపుడైనను యిండియా దౌరతనమువా రవకాశమును కలిగించవలెను. ఇది యొక్కటే ఇండియా బ్రిటను దౌరతనములవారి కిపుడు ముఖ్యకర్తవ్యమై వున్నది.

కలకత్తా కార్పొరేషను తీర్మానము

కలకత్తా, మార్చి 5:—

నేడు కలకత్తా కార్పొరేషను సభ జరిగినది. "మహాత్మునిదీక్ష నిరపాయకరముగా ముగిసినందుకు యీ సభవారు మహాత్ముని జేలీయులనందరినికూడా అభినందిస్తున్నారు. భారత జేలీయుల కొరకును విశ్వమానవ కోటి కొరకును మహాత్ముడు చిరకాలము జీవించునట్లనుగ్రహింపు మని భగవంతుని ప్రార్థిస్తున్నారు" అనే తీర్మానమును సభలో డిప్యూటీ మేయరు మామిచూరు రహమానుగారు ప్రవేశపెట్టిరి. తీర్మానము యేకగ్రీవముగా ఆమోదించబడెను. సభలో మరెట్టి కార్యక్రమమును జరుపకుండా సభ వెంటనే ముగించబడెను.

ఆంధ్రదేశంలో

మహాత్ముడు నిరపాయంగ ఉపవాసదీక్ష ముగించినందులకు సంతోషము తెలుపుటకు ఆంధ్రదేశంలో పెక్కుచోట్ల సభలు, దేవాలయాలలో ప్రార్థనలు, పేదలకు అన్నదానము, బాలురకు మిఠాయి ఇవ్వబడినట్లు మా

(2 వ పేజీ చూడుడు)

'నిషేధాజ్ఞి హాస్యాస్పదం'

—(*)—

శ్రీసామి వెంకటాచలశెట్టిగారి విమర్శ

మద్రాసు, మార్చి 6:—

ఆంధ్ర మహాసభలపైన ప్రభుత్వంవారు చేసిన నిషేధాజ్ఞను గురించి శ్రీ సామి వెంకటాచలంశెట్టిగారు మా ప్రతినిధితో ఇలా చెప్పారు.

రాజకీయవిషయాలేవీ చర్చించకుండా వుండేమరకుపైన ఆంధ్రమహాసభలు జరుపుకోటానికి అనుమతిస్తాము అంటూ ప్రభుత్వం వారుచేసిన ఉత్తరువు పరిహాసాస్పదంగా వుంది. ఏమంటే, రాజకీయాలనగా ఏమిటో ప్రభుత్వంవారు ఇంతవరకెప్పుడూ నిర్వచించి వుండలేదు. అలాంటి అసంభవమైన షరతులు విధించడమంటే సభలను జరుపుకోకుండా నివారించటమేగాని మరొకటి కాదు. ఈ విషయాన్ని గురించి చర్చించడమే హాస్యాస్పదంగా కన్పిస్తుంది. దేశరక్షణ చట్టం క్రింద ప్రస్తుతి పరిపాలనలో ఇలాంటి ఉత్తరువుల పరిపాటి అయిపోవటం చాత, ఇలాంటి వుత్తరువును చూచి మనం ఆశ్చర్యపడవలసినపనిలేదు. ఒక మితవాదినాయకుడే మధ్య అన్నాడు, లెండి 'దేశరక్షణ చట్టం క్రింద నిషేధింపబడకుండా వుండింది స్త్రీ పురుషుల వివాహమొక్కటే' నని!

ఈ వుత్తరువును అమలు జరపటంవల్ల ప్రభుత్వంవారికి ఏమైనా సంతృప్తి కలిగేట్టయితే, వారికి అలాంటి సంతృప్తి చేకూరనివ్వటమే ప్రస్తుతంలో ప్రజలు చేయదగిన పని అని, నేను తలుస్తున్నాను.

'గవర్నరుప్రత్యుత్తరానికి వేచియున్నాను'

కొంచం ఓపికతో నుండవలెనని సర్ విజయాగారి హితము

కాశీ, మార్చి 5:—

ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్ విజయాగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

మహాసభా నిషేధంగూర్చి నేను మద్రాసు గవర్నరుగారికి వ్రాసియున్నాను. వారి జబాబునకై వేచియున్నాను. వారి జబాబు కాని మార్చి 10 వ తేదీలో గాబట్టే 21 వ తేదీన రాజమండ్రిలో సభ యేర్పాటుచేయదును. జబాబు ఇంకా ఆలస్యంగావస్తే బెజవాడలో 28 ఆదివారం జరుపుకోవచ్చును.

సభానిషేధం తొలగిపోయినచో నేను గవర్నరు గారిని స్వయంగా చూడ పనియుండదు. లేకున్న వారిని కలుసుకొని అన్ని విషయములు చర్చింపవలదిగి. మా చర్చల సారాంశం మహాసభ స్థాయీసంఘం కార్యవర్గములకు పూర్తిగ ఎరింగింతును.

ఈలోగా ఆంధ్రదేశంలో ప్రతివారును మరి కొద్దిరోజులు ఓపికతో వేచియుండగోరెదను. అప్పటికి నిషేధం తొలగుటో యింకే సంతృప్తికరమగు ఏర్పాటో జరుగగలదు. అపుడు మనసభ విజయోత్సాహంతో జరుపుకోవచ్చును.

దైవకృపవలన మహాత్ముడు రక్షింపబడినాడు. కనుక యిపుడు సభ జరుపుటకు ఎట్టి ఆటంకం ఉండదు. మహాత్ముడు చెప్పినట్లు దైవాజ్ఞ లేనిది గడ్డిపోచైనా కదలదు

స్టాండర్డు క్లాత్ స్కీము

సలహాసంఘ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 5:—

స్టాండర్డు క్లాత్ స్కీమును అమలులో పెట్టడానికి సంబంధించుపనులను నిర్వహించటానికి ఒక సలహా సంఘము నియమించుటకు ఇండియా ప్రభుత్వము నిశ్చయించియున్నది. ఈ సంఘమున 24 సభ్యులు నియమింపబడి యున్నారు. శ్రీ యం. కే. వెల్లాడి గారిని ఇండియా ప్రభుత్వంవారు స్టాండర్డు క్లాత్ కమిషనరుగా నియమించిరి. వారి ప్రధాన కార్యాలయం బొంబాయిలో నుండును.

రబ్బరు టైరుల ధరల కంట్రోలు

న్యూఢిల్లీ, మార్చి 5:—

ఇండియాలో తయారగు రబ్బరు టైరులను యెవరికైగాని ఇండియా గెజిటులో నేడు ప్రకటింపబడ్డ ధరలకంటె యెక్కువ ధరకు మార్చి 4 తే నుండి అమ్మరాదని ప్రకటింపబడుచున్నది. (అ. ప్రె.)

కాలనీల పరిపాలనా బాధ్యత

పూర్తిగ బ్రిటనుకు యుండవలెనని

కాలనీల కార్యదర్శి ప్రకటన

లండను, మార్చి 5:—

నేడుర్రాత్రి ఆక్సుఫర్డులో జరిగినసభలో కాలనీలమంత్రి ఆలివరు స్టాన్లీ గారు ఉపన్యసించిరి. వీరిటుల తెలిపిరి.

"బ్రిటను దౌరతనమువారి పరిపాలనకింద నున్న కాలనీలసామ్రాజ్యము యుద్ధానంతరము అంతర్జాతీయ ప్రభుత్వమువారి పరిపాలనకింద నుండవలెనని కొందరు సూచిస్తున్నారు. ఈ సూచనకు నేనెంతమాత్రమును అంగీకరింపజాలను. ఇప్పటివలెనే యుద్ధానంతరముకూడా బ్రిటను దౌరతనము కాలనీల సామ్రాజ్యముయొక్క పరిపాలనకు సంబంధించిన బాధ్యతనంతను వక్కబ్రిటను దౌరతనమువారే వహించుచుండవలెను. ఇది ప్రధానతమమైన సిద్ధాంతము. ఒక అంతర్జాతీయసంస్థ యీబాధ్యతను వహించువెనుక యేదో వక కాలనీకిగాని ప్రపంచమున కంతటికినీగాని మేలుకలుగునన్న సూచనను నేను బలపరచజాలను. కాని వివిధదేశముల ప్రభుత్వములవా రధికమైన అయికమత్యముతో పనిచేయుట ముఖ్యావసరమని నిశ్చయింపబడునెడల పిరిటులపని చేయుటకు నేనిపుడు తెలిపిన విషయముల వలన యెట్టి అభ్యంతరమును కలుగదు. అమెరికానుండి మిక్కిలి హెచ్చుమంది బ్రిటిషు దౌరతనమువారి పద్ధతిని స్నేహభావపూర్వకముగా విమర్శచేస్తున్నారు. స్వార్థపరత్వము లేకుండా సలహాలనిస్తున్నారు. బ్రిటిషు సామ్రాజ్యమును గురించి బ్రిటిషువారి అభిప్రాయమే నాకు ముఖ్యతమము గాని అమెరికా సంయుక్త రాష్ట్రములవారి అభిప్రాయముముఖ్యతమము కాదు. మన కాలనీలవిషయములో బ్రిటను దేశీయులకధికమైన శ్రద్ధయుండిన యెడలను కాలనీలను గురించిన అన్ని విషయములు బ్రిటను దేశీయులకు బాగుగా తెలిసిన పిమ్మటను కాలనీల పరిపాలనమిప్పుడు సరిగానే జరుగుచున్నదని దేశీయులందరును సంతృప్తి వెల్లడించునెడల నాకు కూడా సంతృప్తి కలుగును. విశ్వమానవకోటికి కల్యాణమును అభివృద్ధియును స్వాతంత్ర్యమును కలుగవలెనని కోరుటలో బ్రిటను దేశీయులు మరే దేశమువారికిని తీసిపోరు.

అన్ని దేశములలోను స్వపరిపాలనము

బ్రిటిషు సామ్రాజ్యములోని అన్ని దేశములలోను స్వపరిపాలనము యేర్పడుటయే బ్రిటను దౌరతనమువారి నృపమైన కపటి సంకల్పము. బ్రిటను రాజనీతిజ్ఞులు పలువురు చిరకాలమునుండియును వకరి తరువాత నొకరు ప్రపంచమునకు స్పష్టముగా తెలుపుచునే యున్నారు.

అంతర్జాతీయ పరిపాలనము యేర్పడినయడలనే కాలనీలకు నిరంతరాయమైన అభివృద్ధికలుగుట కభ్యంతరము కలుగును గాని యిపు డమలులోనున్న పద్ధతివలన యెట్టి అభ్యంతరమును కలుగదు.

బ్రిటను బాధ్యత

ఈ విషయములో బ్రిటను దౌరతనమువారు ప్రతి కాలనీకిని మిక్కిలి అధికముగా సహాయము చేయుచుండుట ప్రధానమైన బాధ్యతయై యున్నది. ప్రతి కాలనీయును తన స్వంత వ్యయముతోనే అభివృద్ధి నొందవలెనన్న పాత పద్ధతినే యిటుపైని కూడా బ్రిటను దౌరతనమువా రవలంబించు వెడల కాలనీలలో యెట్టి అభివృద్ధియును కలుగదు. గనుక బ్రిటను దౌరతనమువారు తమ పద్ధతిని మార్చుకోవలెను.

అధినివేశనములో అభివృద్ధిలో నిపుడు ముఖ్యతమమైనస్థితియేర్పడినది. యుద్ధముముగిసినది మొదలు కొన్నియేళ్లవరకును బ్రిటను దౌరతనమువారు ప్రతికాలనీని గురించియును మిక్కిలి అధికమైన శ్రద్ధతో పని చేయకతప్పదు. బ్రిటిషు కాలనీల సామ్రాజ్యమున కిది పరీక్షాకాలమని బ్రిటను దౌరతనమువారు తెలుసుకొనవలెను.

చెన్నరాష్ట్రంలో ఇర్రిగేషను స్కీములు

70 లక్షలు మంజూరు

మదరాసు, మార్చి 6:—

మద్రాసుప్రభుత్వ ప్రకటన:—

పంటల అభివృద్ధి కార్యక్రమాన్నను సరించి మద్రాసు ప్రభుత్వంవారు 8 ఇర్రిగేషను స్కీములు మొత్తం 4 లక్షల 90 వేల ఖర్చుగలవి మంజూరు చేసిరి. వీటిపని త్వరలో ప్రారంభించబడును.

1. కడప జిల్లాలో బద్వేలు తాలూకాయందు గంగనాపల్లి చెర్వునీటి వసతి అభివృద్ధిఖర్చు రూ 20 వేలు.

2. నెల్లూరు జిల్లాలో మోపూరు పెద్ద కాల్వపైని పిల్లపేరుకు అడ్డంగా ఆనకట్ట నిర్మాణం రూ 75 వేలు.

(3) అనంతపురం జిల్లాలో చిత్రావతి నదికి ఉపనదియగు కుత్తాలవంకపైని రిజర్వాయరు నిర్మాణంలేక గాజులపల్లి చెర్వు మరమ్మతు రూ 62 వేలు.

(4) బళ్లారిజిల్లాలో కుడ్లిగి తాలూకాయందు రాయపురం చెర్వుమరమ్మతు రూ 40 వేలు.

(5) నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకాయందు మొగలిచర్ల గ్రామంలో క్రొత్త చెర్వు త్రవ్వుట 34 వేలు.

(6) కర్నూలుజిల్లా శిరివెళ్లుతాలూకా చాగలమర్రి ప్రాజెక్టు రూ 74 వేలు.

మిగిలిన రెండు స్కీములు తిరుచునాపల్లి జిల్లాలో రూ లక్ష ముప్పయివేలు, తంజావూరు తాలూకాలో రూ లక్ష 15 వేలు.

బొంబాయిలో నాయకుల సమావేశం

మార్చి 9 వ తేదీన జరుగును

న్యూఢిల్లీ, మార్చి 6:—

సర్ తేజబహాదరు సప్రూ, రాజగోపాలాచారిగారు మొదలగు ప్రముఖులు కొంచెరోజులారంభమున బొంబాయిలో సమావేశమై, రాజ్యాంగ ప్రతిష్టంభన నివారణోపాయములను గురించి చర్చించిరి. దీనిని పురస్కరించుకొని, మరియొక పెద్ద సమావేశము ఈనెల 9వ తేదీన జరుగునని తెలియుచున్నది. అందుకు ఆహ్వానము లిదివరకే పంపబడెనని కూడ తెలియుచున్నది (అ. ప్రె.)

కార్సు ఆఫ్ కార్లిసిల్

సాగుచునే యున్నవి

యుద్ధసైనికులందరకు, సాధ్యమైనంతవరకు మా సివిలియను ఖాతాదార్లకు ఖ్యాతిగాంచిన మా బిస్కట్లను యింకను తయారుచేయుచుంటిమి.

కాని సైనికులకు అధిక్యమివ్వవలసి యున్నది.

అనగా కొంతమంది సివిలియనులకు ప్రత్యేకముగా విదేశములలో నున్నవారికి తక్కువగను.

కాని రవాణాలు త్వరలోనే తిరిగి ప్రారంభింపబడును.

మేము సాగించుచున్నాము సాగించనునే యుందుము.

ORIGINAL BISCUIT MACHINE 1851

CARR'S TABLE WATER BISCUITS

కరకరలాడుచుండును, తేలికైనవి, బలమునిచ్చునవి, రుచిగలవి.

MADE ONLY BY Carr's of Carlisle ENGLAND © C553



ఉత్తర కియాంగ్సిలో పోరాటము

చుంకింగు, మార్చి 5:—

ఉత్తర కియాంగ్సి రాష్ట్రము జపానీయులు చేసిన పలుదాడులను చైనీయులు తిరుగగొట్టి 400 జపానీయులను చంపినట్లును యింకా పోరాటము సాగుచున్నదనిన్నీ చైనీయ ప్రకటన తెలుపుచున్నది.

అమెరికను విమానాలు చైనాలో లునాన్ మాంసయందు చైనీయ స్థావరములను బాంబు చేసి అక్కడి బారకాసులను పూర్తిగా నాశంచేసెను.

బెంగాలు అసెంబ్లీ

కలకత్తా, మార్చి 5:—

అల్లరులకు కారకులగు అపరాధులు ఏ ప్రాంతాలలో కనపడకుండురో అట్టి ప్రదేశాలలో సాముదాయిక జరిమానాలు విధించరాదని ఒక తీర్మానమును బెంగాలు అసెంబ్లీ సభ నేడు చర్చించెను. చర్చ ముగియక ముందే సభ మార్చి 8 వ తేదీవరకువాయిదా వేయబడెను.

మిన్నపూరు జిల్లాలో 26 అనధికారులు 13 ప్రభుత్వోద్యోగులను తుంటరులు ఎత్తుకపోయినట్లు బెంగాలు ప్రధాని ఫజులుల్ హక్ గారొక ప్రశ్నకు ప్రత్యుత్తరములో చెప్పిరి. మొత్తంమీద 10 మంది చంపబడిరని నమ్మబడుచున్నట్లు వారు చెప్పిరి.

కావలెను

బ్లైండ్ రేకులకు పెద్దపైజులో పాలుగా పనిచేయునున్న బోలింగు మెషిన్ కావలెను వివరములకు: సీజా అండ్ కో., హెచ్ రాజు (సర్కస్) టెలిగ్రాం "OZA".

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్డుచేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్డు కవరుసహా పంపుటకు రు 1/8/- చం॥ఠ ఫలితం నెలలవారీ రు 1/12/-.
పండిత నేమాని సోమేశ్వరశర్మ, కాకినాడ.

టెండరు నోటీసు

కడపజిల్లాబోర్డు ఆఫీసునకు 1943-44 సం॥మునకు స్టేషనరీ, అచ్చు పనులను సప్లయి చేయుటకు యీ దిగువ సంతకము చేసినవారిచే ది 18-3-1943 వ తేదీ సాయంత్రము గం 5 లవరకు డిస్ట్రిక్టుబోర్డుఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకొనబడును. పూర్తి వివరములకు రూ 1/- చెల్లించుచూ జిల్లాబోర్డు ఆఫీసునకు వ్రాసుకొనుడు.

జిల్లాబోర్డు ఆఫీసు, కడప. 2-3-1943 } రావుసాహెబ్ పి. రాఘవరెడ్డి, ప్రెసిడెంటు.

వేలం నోటీసు

తూర్పుగోదావరి జిల్లాబోర్డు మేనేజిమెంటులోవున్న సత్రముల తాలూకు సామానులు సన 1353 ఫసలీ లగాయతు సన 1357 ఫసలీ వరకు సాగుబడి నిమిత్తం వేలము వేయబడును. భూములవివరములు, వేలము పాట మరతులున్న, ఏ యే తేదీలలో యెచ్చట జరుగునదిన్ని జిల్లాబోర్డు ఆఫీసులోగాని, లోకలుఫండు ఆసిస్టెంటు ఇంజనీర్ల ఆఫీసులోగాని, ఆఫీసు వున్నగోజులలో అడిగి తెలిసికోవచ్చును.

(సం.) బి. బి. సర్వారాయుడు, ప్రెసిడెంటు, డి॥ బోర్డు.

టెండరులు

మద్రాసు కార్పొరేషను ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు

పట్టణములో, పలుచోట్ల, మద్రాసు కార్పొరేషనువారిచే నిర్మింపబడిన స్లిట్ ట్రెంచీలమీద, పరుగుడు కడ్డీలపైన పెదురు తెడికలు వేసి,76,500 ఆర్, అడుగులు కప్పులు వేయుటకు ది 1943 మార్చి 15 వ తేదీ సోమవారం సాయంత్రం గం. 3 ల వరకు మద్రాసు కార్పొరేషను కమిషనరుగారిచే రిప్పన్ భవనములలో, వారి ఆఫీసునందు టెండర్లు తీసుకొనబడును.

టెండరుఫారం, స్పెసిఫికేషన్లు వగైరాలకు మద్రాసు కార్పొరేషను ఎలక్ట్రికల్ ఇంజనీరుగారివద్ద పెట్టు ఒక కటింటికి రు.1-8-0లు చెల్లించి తీసుకొనవచ్చును.అట్టి ఫారాలలో పంపి ఆ ఫారాలలోని షరతులకు అనుకూలంగా పంపిన టెండర్లే అంగీకరించబడును.

రిప్పన్‌భవనములు 1943 మార్చి 3. } బి. పుల్లారెడ్డి, కమిషనరు.

నోటీసులు

పెనుకొండ డి॥ ముం॥ కోర్టు
SC. 162/42 E. P. 674/42

వాది —సర్వపెట్టి- నంజయ్య, మంజయ్య కొడుకు, పెనుకొండ.

ప్రతివాది —డి. భూమయ్యరావు, కరణం రంగప్ప కుమారుడు, కంట్రాక్టరు, హోటీతిరువళ్లూరు.

ప్రతివాదికి తెలుపడ మేమనగా:- పై సంబరులో డిక్రీ బాకీనట్టి వాది నీయొక్క జప్తుకాబడిన స్థిరాస్తుల యొక్క విక్రయమునకుగాను, మనవిచేసుకొన్నాడు. విక్రయ ప్రకటనయొక్క నకలులను నిర్ణయించుటకుగాను, ది 27-3-1943 తేదీకి కుదుర్చబడినదని నీకు తెలుపబడినది తెలుకొని } పి. టి. కృష్ణమాచార్లు, వాది వకీలు. 2-3-1943

ఇందువలన యావన్మందికి తెలియ చేయుచు మేమనగా నా పెద్ద కుమారుడు దివాన్‌సాబు యిటీవల నాతో కలహించి నా విరోధస్తుల ప్రోత్సాహముతో నాకు హానికరమయిన పనులను చేయుటకు ప్రయత్నించుచున్నాడు. నా యొక్క స్థిరచరాస్తులలో అతనికి, మహమ్మదీయ లా॥ ప్రకారం యేలాటి హక్కు సంబంధములు లేవు. అతనికి స్వంత ఆస్తి యేమిన్నీ లేదు. అతనికి యెవరైనను అప్పు యిచ్చేయెడల అందుకు నాత్తగారి నేనుగాని ఎంతమాత్రం జవాబుదారికాను నా ఆస్తిని, అతను లోలోపల అక్రమమయిన ఆయకవిక్రయ పరాధీనములు చేయుటకు ప్రయత్నించుచున్నాడు. అట్టి పరాధీనములు యెంతమాత్రం లా ప్రకారం చెల్లనేరవని హెచ్చరిక చేయుచున్నాను.

చిన్నకొట్టి చిన్నకమాల్ సాహెబు, ఎస్కార్టిపురం, పులిచెంగులు తా॥ కడప జి॥

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గుణ శు॥ ప్రథమ 1943 సం॥ మార్చి 7 ఆదివారం

ఆ॥ సూ-ప్ర ప 3-28 పూ॥భా ప 12-41 వర్జ్యం రా 9-58 మొ 11-31 కు.

శు॥ ద్వితీయ మార్చి 8 సోమవారం

సా॥ ద్వి ప 2-10ఉ॥భా ప 11-58వర్జ్యం రా 11-56 మొ 1-31 కు.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ మాఘ బ॥ అమా॥ శనివారము

దీని భావమేమి?

కారణాలేవో తెలియచేయకుండా తూర్పుగోదావరిజిల్లా మేజిస్ట్రేటు రాజమహేంద్రవరంలో జరగవలసిన ఆంధ్రమహాసభలను నిషేధించెను. ఇంతవరకు గోప్యంగా వుంచబడిన ఈ కారణాలు ఆంధ్రమహాసభాహ్వాన సంఘాధ్యక్షులకు మదరాసు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి వ్రాసిన లేఖలో ముక్తసరిగా సూచించబడినవి.

'ఒక్క ఆంధ్రరాష్ట్రవిషయం తప్ప, రాజకీయ సంబంధమైన ఇతర విషయాలేవిన్నీ సభలో చర్చించమని అధ్యక్షులు పూచీపడితే నేతప్ప, జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువుతో ప్రభుత్వంవారు జోక్యం కలగజేసుకోరు' అని ప్రధానకార్యదర్శి తమ లేఖలో తెలియజేశారు. ఆంధ్రమహాసభల విషయంలో మదరాసు ప్రభుత్వం వారవలంబించిన ఈ అపూర్వవైఖరినిగానీ, ప్రభుత్వంవారి వుత్తరువులో కనుపరచిన చిత్తవృత్తిని గానీ బుద్ధిమంతు లెవ్వరూ హర్షింపలేరు. ఆంధ్రమహాసభల పూర్వాపరాలనూ, ఆంధ్రోద్యమతత్వాన్నీ ఏమాత్రం తెలిసినవారైనా అధికారులు ఇలాంటి వింతవైఖరిని ప్రదర్శించి వుండరు. తెలిశో తెలియకో జిల్లా అధికారి సభలను నిషేధించినా, స్థానికప్రభుత్వం చక్కగా యోచించి, బాధ్యతను పాటించి, ఈ వుత్తరువును రద్దుచేయవచ్చునని ఇప్పటివరకూ ఇంకా మేము ఆశిస్తూనే వున్నాం కాని, రాష్ట్రప్రభుత్వంవారు తమ ప్రతిష్ఠనే ప్రధానంగా గణించి, ఉచితానుచిత పరిజ్ఞానంకంటే, తమ క్రింది అధికారుల చర్యలను సమర్థించడమే తమ కర్తవ్యంగా భావించినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్రాసిన సమాధానంవల్ల స్పష్టపడుతూ వుంది.

జిల్లా మేజిస్ట్రేటు జారీ చేసిన మూగ ఉత్తరువు ఎంత అర్థం లేకుండా వుందో, ప్రభుత్వంవారిచ్చిన ప్రకటించిన నిర్ణయం కూడా అంత అయోమయంగా వుంది. ఆంధ్రోద్యమమూ, ఆంధ్రరాష్ట్రనిర్మాణమూ ఆంధ్రులయావన్మందికీ సంబంధించిన సమస్యలనీ, మత, సాంఘిక, రాజకీయ పార్టీ విభేదా లేవీ వీటిని అంటవనీ అందరికీ తెలిసిన విషయమే. దీన్ని గురించి రెండు అభిప్రాయాలనేవే లేవు. ఈ దృష్టితో చూస్తే ఆంధ్రమహాసభ రాజకీయాలతో సంబంధం లేని సంస్థ అని చెప్పవచ్చు. రాజకీయాల్లో ఏ కక్షికి చెందినప్పటికీ, ఆంధ్రులైవుండి, ఆంధ్రాశేయాలతో ఏకీభవించి,ఆంధ్రరాష్ట్రాన్నీ, ఆంధ్రాభ్యుదయాన్నీ వాంఛించే యావన్మందికీ ఆంధ్రమహాసభ వుమ్మడి సొత్తుఅవటంచేత వివాదగ్రస్తమైన పార్టీ రాజకీయాలకీసభా నేదికపైన తావుండక పోవచ్చు. అంతమాత్రాన ఆంధ్రమహాసభకు రాజకీయ వాసనే లేదనటం భ్రమ తప్ప వేరుకాదు. రాజకీయాలనగా ప్రభుత్వంవారి నిర్వచనమే మోమాకు బోధపడటం లేదు. భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం, రాష్ట్రీయ స్వపరిపాలనం, రాష్ట్ర సరిహద్దుల నిర్ణయం, ఆయవ్యయాల పంపకం, వుద్యోగస్థుల నియామకం ఇవన్నీ రాజకీయాలూ రాజకీయేతరాలా? పైగా, ఆంధ్రరాష్ట్రసమస్య భావిభారత రాజ్యాంగ పునర్నిర్మాణ సమస్యతో పెనవేసుకుని వుండలేదా? ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని గురించి చర్చించేటప్పుడు భారత రాజ్యాంగ పునర్నిర్మాణాన్ని గురించిన ప్రసక్తే రాకుండావుంటం సంభవమా? గిరిగీచి 'ఇంతవరకు ఇది ఆంధ్రరాష్ట్రవిషయమూ, గీటు దాటితే రాజకీయమూ, తస్మాత్ జాగ్రత, జాగ్రత!' అని చెప్పటానికి సాధ్యమా? సాధ్యమైనా సబబా? రాజకీయాలకు సంకుచితమైన, అయోమయమైన ఈ అర్థాన్ని ప్రభుత్వంవారెలా అంటగట్టగలిగారో మావూహ కెక్కడా అందటం లేదు.

ఆంధ్రమహాసభలు దేశరక్షణ నిబంధనల క్రింద నిషేధింపబడినవి. యుద్ధం నిమిత్తంగా యేర్పడినవి దేశరక్షణ నిబంధనలు. యుద్ధప్రయత్నం నిరంతరాయంగా జరగగలందులకే ఈ నిబంధనలు అమలు జరపబడవలసినవి. ఆంధ్రమహాసభయొక్క ఆశయాలనుబట్టి గానీ, అంగనిర్మాణాన్నిబట్టి గానీ, యుద్ధప్రయత్నాలకు ఆటంకం కలగజేసేది ఎక్కడా కనిపించదు. ఆంధ్రులకు గానుప్రత్యేకమైనికరదళాన్ని నిర్మించవలసిందని కూడా ఆంధ్రమహాసభా స్థాయిసంఘం ఇదివరలో తీర్మానించింది. అలాంటప్పుడు దేశరక్షణ నిబంధనల క్రింద ఈ సభలను నిషేధించడం సమంజసమెట్లా?

ఒకవేళ, భారత రాజకీయాలేవిన్నీ ఈ సభాచర్చల్లో ఛాయామాత్రంగానైనా ప్రసక్తికే రారాదని ప్రభుత్వంవారి వుద్దేశమేమో? పోనీ, ఏయే సమస్యలు నిషిద్ధాలో అధికారులు తెలియజేశారా? అండపిండ బ్రహ్మాండానికంతకూ వర్తించేట్టు అసలు రాజకీయాలే చర్చించరాదంటే ప్రభుత్వంవారి వుద్దేశమేమో సభానిర్వాహకులకు బోధపడే దెలాగ? పోనీ, ఉదాహరణగా, ఒక విషయం ఆలోచిద్దాం. ఉపవాస వ్రతదీక్షలో వుండే గాంధిమహాత్ముని ప్రాణరక్షణకు భగవంతునిప్రార్థిస్తూ,గాంధిజీని విడుదల చేయనలసిందని ప్రభుత్వంవారిని కోరడంగానీ, ఆ విషయంపైన మాట్లాడటం గానీ, రాజకీయమూ, రాజకీయేతరమా? ఆంధ్రమహాసభ ఈ విషయం చర్చించతగునా తగదా? రాజప్రతినిధి కార్యవర్గ సభ్యులు మొదలుకొని ప్రభుత్వోద్యోగులు సైతం ఈ విషయంలో తమ అభిప్రాయాలను బహిరంగంగా చాటినప్పుడు, దేశంలో పలుకుబడి గల ప్రతిసంస్థా, ప్రతీవ్యక్తీ ప్రభుత్వంవారికీ విషయమై విన్నవించుకున్నప్పుడు ఆంధ్రమహాసభ మాత్రం ఈ విషయాన్ని చర్చించటం అనుచితమౌతుందా? గాంధిగారిని విడుదల చేయుమని కోరడం కాంగ్రెసు రాజకీయాలతో ఏకీభవించడం కాజాలదు గదా? మరి ప్రభుత్వంవారి ఉత్తరువుయొక్క పరమార్థమేమో ఎంత ప్రయత్నించి నాకూ పాలుపోనటం లేదు. జిల్లా మేజిస్ట్రేటుగారి నిషేధపు టుత్తరువుకు నోరూ, వాయీ లేదు. స్థానిక ప్రభుత్వంవారి అనంతర వివరణకు తలా తోకా లేదు. ప్రభుత్వం వారింతటనైనా అకారణమైన తమ ఉత్తరువును ఉపసంహరించుకుని, ఆంధ్రమహాసభలను బేషరతుగానూ, నిరాటంకంగానూ జరగనిస్తారని ఆశిస్తున్నాము.

ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయాగారీవిషయంలో చూపిన వైఖరివి మేము ప్రశంసిస్తున్నాము. ఆత్మగౌరవంకలవా రెవ్వరుగానీ అంతకంటే భిన్నంగా ప్రవర్తించలేదు. గవర్నరుగారికీ సర్ విజయాగారికీ జరగగల సమావేశంవల్లనైనా ప్రభుత్వంవారు తమ తప్పు సవరించుకుంటారని నమ్ముతున్నాం.

రష్యాయుద్ధం:

స్టాలెన్స్కు వంకకు సోవియటు సేన

స్టారయారస్సాను పట్టుకొను ప్రయత్నము

మాస్కో, మార్చి 5:— మాస్కోరంగంలో లెజెవును పట్టుకొనిన రష్యనుసేనలలో ఒకటి దక్షిణముగావచ్చి ఘటస్కు వ్యాస్మాలకు, ఒకటి పైరుతిగా పోయి స్మాలెన్స్కు రంగములోని స్మాలెన్స్కు నగరమును వశపరచుకొనుటకుగాను పట్టుదలతో యత్నముచేయుచున్నవి. ఈ రెండుమార్గములలోను సుమారు 50 పట్టణములు పల్లెలు క్రొత్తగా వారి స్వాధీనమునకు వచ్చెను. జర్మనులు సలిపిన అనేకమను తిరుగుదాడులు వారికి నష్టకరముగా పరిణమించెను.

స్మాలెన్స్కు ప్రాముఖ్యము

రష్యాలోగల జర్మనులైనిక కేంద్రములన్నిటిలోకి స్మాలెన్స్కు పెద్దదని చెప్పవచ్చును. హిట్లరు కేంద్రస్థానము ఏర్పరచుకొన్నది ఇచ్చటనేనని తెలియుచున్నది. కాబట్టి ఇది శత్రువుకు ఆయువుపట్టువంటిది.

స్మాలెన్స్కు రంగం

స్మాలెన్స్కు రంగంలో స్మాలెన్స్కు నగరములోని శత్రుసేనకు అపాయ మేర్పడుటతోపాటు, లాట్వియా దేశపు సరిహద్దునకు చేరుకొను సోవియటు సన్నాహములు కొనసాగుచున్నవి. మాస్కో-లెజెవు-రీగా రైలు మార్గమును వెలికీల్యూకీ వరకు వశపరచుకొన్న సోవియటుసేన, లాట్వియా సరిహద్దుకు ఇప్పుడు 90 మైళ్ళ దూరములో నున్నది.

లెజెవు వెలికీల్యూకీల మధ్య గా వీనాదవద్ద నిలువబడి యుద్ధము చేయుచు శత్రుసేన ఎంతమో పాటుపడెను. కాని గట్టికట్టిన నదిమీద అవలీలగా రష్యనులాంకు సముదాయము ఫిరంగులు శీఘ్రముగా వచ్చిచేరుటవల్ల శత్రువు పలాయనము కావలసివచ్చెను. 3 చోట్ల ఈ నదిని ఈ విధముగా రష్యనులు దాటిరి.

స్మాలెన్స్కురంగము మాస్కోరంగమునకు పశ్చిమముగా నున్నది.

సేనలనుదిండుప్రయత్నం

మాస్కో, మార్చి 6: - నవరాసిస్కు పట్టణములో సముద్రమార్గముగా రష్యను సేన దిగుటకు ప్రయత్నించినట్లు జర్మను రేడియో తెలుపుచున్నది.

ట్యునీసియా యుద్ధం:

సెడ్జెనేన్ వద్ద బ్రిటిషు విజయము

రెండు ఫ్రెంచినేనల కలయిక

లండను, మార్చి 5:— అమెరికనుల సహాయముతో మొదటి బ్రిటిషుసైన్యము పోగుచున్న ట్యూనీసియా భాగములోని యుద్ధవివరములు:—

ఉత్తర ట్యూనీసియా

"ట్యూనీసియా ఉత్తరభాగమున సెడ్జెనేనులో జరగబడిన జర్మను సేనను బ్రిటిషు సేన పట్టుదలతో బయటికి తరిమివేసినట్లు నేడు తెలుపబడిన మిత్రపంజలి ప్రకటనలో కలదు. ఈపట్టణములలో రోజు రోజంతయు తీవ్రమగు పోరాటముజరిగెను. సెడ్జెనేను, మేటూరుకు పడమరగా 25 మైళ్ల దూరమున, టాబార్కా అను కోస్తాపట్టణమునకు పోవుదారిలోనున్నది. శత్రుసేనను తరుముచుట్టుటలో ప్రధాన పాత్రవహించినది, దర్జీలుటాంకులని చెప్పకతప్పదు. ఇచ్చట మొదట కొంతవరకు చుట్టుముట్టబడిన బ్రిటిషు సేన బంధమును ఛేదించుకొని బయటపడినది, ఈ టాంకుల సహాయముపల్ల నే. బ్రిటిషు సైనికనష్టము అనుకొన్నంత ఎక్కువకాదు.

ఫ్రెంచినేనల కలయిక

టాడ్ సరస్సునుండి ఉత్తరముగా వచ్చిన జిగాలీగారి స్వతంత్ర ఫ్రెంచినేనయు, గిరాడ్ గారి ఫ్రెంచి సేనయు పాటెల్ జెరిడ్ సరస్సుయొక్క పడమటితీరమునగల నెట్టానుమైదానము స్వాధీనముచేసికొని తూర్పుగా మంచుకు జరుచున్నవి. ఈ రెండునేనలయుగ్మ అమితమగు సభ్యత కలదు.

అసెంబ్లీలో చర్చ

(1 వ పేజి తరువాయి)

చర్చకు ఆర్థికసభ్యుని ప్రత్యుత్తరం

సర్ జర్మీలియస్ మెనుగారు చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు బ్రిటిషు ప్రభుత్వముతో ఆర్థిక ఒడంబడిక చేసికొనుటకు భారత ప్రభుత్వ మంగీకరించినప్పుడు భారతదేశముయొక్క శక్తిని విచారించిరా యను ప్రశ్నకు ప్రథమమున ప్రత్యుత్తర మొసంగెను. భారతదేశముయొక్క శక్తిని విచారించియే యిందు కంగీకరించిరి. భారతదేశము బ్రిటనుకు లోబడిన దేశమైనను ఈ ఒడంబడిక ద్వారా భారతదేశమునకు లాభము కలిగెను. ఈ ఒడంబడికకు సంబంధించిన విషయములను ఇండియా ప్రభుత్వమువారు విచారించి నిర్ణయములు గావించిరి. ఇండియా ప్రభుత్వములో చాలమంది భారతీయులు కలరు. భారతదేశమునకు న్యాయము కలుగవలెనను భావము ఈ భారత సభ్యులకు కలదని వేరుగా చెప్ప నవసరములేదు. అని రెయిస్ మెనుగారు చెప్పిరి.

భారతసభ్యులు ఏకగ్రీవముగా యిందు కంగీకరించిరా యని నియోగిగా రడుగగా ఆర్థిక సభ్యుడు చమత్కారముగా తప్పించుకొని, ఈ యేర్పాటులు ప్రభుత్వమువారికి సంతృప్తి కలుగజేసెనని చెప్పెను.

క్రొత్త పన్నులు

లోటు వచ్చినప్పుడు యెవ్వరికి భారములేకుండ ద్రవ్యము సేకరించు టెట్లు వీలగును? ప్రస్తుత స్థితిగతులలో యెంతవరకు వీలగునో అంతవరకు, బీదలకు అనుకూలమగు పద్ధతి నే నేను అవలంబించుచున్నాను. పొగాకుపన్నువల్ల బీదలకు కొంచెము యిబ్బందికలుగునని అంగీకరింతును. కాని యుద్ధమువల్ల నుదయించిన ఆర్థికసమస్యలను ప్రభుత్వమువారు పరిష్కరింపజాలనిచో బీదల కెంత ఉపద్రవము కలుగునో విచారింపుడు అని రెయిస్ మెస్ గారనిరి.

బ్రిటనులో సొమ్ము

బ్రిటనులో మనసొమ్మును వినియోగించు సమస్య యుద్ధానంతరసమస్య. కాని ఒక్క విషయమాత్రము చెప్పదగును. ఈ దేశము నుండి ఎగుమతియైన సరుకుల మూలముగాను, ఇతరరంగములో చేసిన సేవమూలకముగాను మాత్రమే ఈ సొమ్ము బ్రిటనులో చేరుకొనలేదు. బ్రిటనులో చేసికొనబడిన ఆర్థిక ఒడంబడికననుసరించి, యుద్ధ ఖర్చంతయు భారతదేశము భరింపకపోవుట చేత, తక్కిన యుద్ధఖర్చు, భారతదేశములో గైకొన్న చర్యలు ఈ సొమ్ములో భాగమనుచున్నవి. అని రెయిస్ మెనుగారు చెప్పిరి. ఇతర అధినివేశముల విషయమేమనియడుగగా యితర అధినివేశములు తమ ఖర్చునంతయు తామే భరించుచున్నవనియు, అధినివేశముల యేర్పాటులు అరువుకువులు యేర్పాటుల ప్రకారము జరుగుచున్నవనియు రెయిస్ మెనుగారు చెప్పిరి. బ్రిటను-ఇండియా ఖర్చు పంచుటకు బాధ్యుడైన అధికారి భారతీయుడని రెయిస్ మెనుగారు చెప్పిరి.

పెన్షన్ స్కీము విషయమై మాట్లాడుచు యిది కేవలము ఆర్థిక యేర్పాటనియు ఇప్పుడు వినియోగముకాని సొమ్ము నుండు ఉపయోగమునకుగాను పెట్టుబడి పెట్టిరనియు తిరిగి ఈ ద్రవ్యము ప్రభుత్వమువారి చేతులలోనికి వచ్చుననియు రెయిస్ మెనుగారు చెప్పిరి.

పునర్నిర్మాణ నిధి

పునర్నిర్మాణ నిధి యేర్పరుచు సూచన భారతదేశమునకు చాల ముఖ్యమైనది. ఈ నిధి బ్రిటిషు పారిస్రామిక కాభివృద్ధికై వినియోగించబడుననుట కేవలము అవిశ్వాసము అపనమ్మకము మీద ఆధారపడియున్నది. యుద్ధానంతర స్థితి యెట్లుండునో చెప్పలేము లేదు. కాని అప్పుడు మనకు అవసరమైన సరుకులను బ్రిటను నుండి తీసికొనవలదు?

ఒక్క బ్రిటను నుండి యే మనము సరుకులు తెప్పించుకొనవలెనను నియమ ముండునా? అమెరికా నుండి తెప్పించుకొనవలదను నిషేధముండునా యని సర్ కాంక్లిగారడుగగా, తను నిశ్చితముగా చెప్పలేడనియు, తనకు తెలిసినంతవరకు అమెరికానుండి తెప్పించుకొన గూడదను నిషేధము లేదనియు, నిధి ఉద్దేశ్యములకు పరిమితి యేర్పరుచు సంకల్పము లేదనియు, వినక, స్టర్లింగ్ ప్రాంత మొకటి డాలరుప్రాంతము మరియొకటి యగుట చేతను, ఈ నిధి స్టర్లింగ్ ప్రాంతములోని దగుట చేతను, యుద్ధానంతరము రెంటికి యేదో సంబంధమేర్పరుపవచ్చుననియు రెయిస్ మెనుగారు చెప్పిరి.

యుద్ధానంతరము భారతదేశము ఒంటరిగానుండి అభివృద్ధికాజాల దనియు, అంతర్జాతీయ సహకార మవసరమనియు, చెప్పుచు ఆర్థికసభ్యుడు ఉపన్యాసము ముగించెను.

సభ సోమవారము వరకు వాయిదా పడినది.

అనుపత్రిలో మరణం

మదరాసు, మార్చి 6:— వ్యాధిపరిపాకి వాస్తవ్యుడు సుంకానం అను 50 యేండ్ల వాడు నిరువారంనాడు వాల్టాస్సర్‌రోడులో మోటారు ప్రమాదంవల్ల పొందిన గాయాల విరిత్యై జనవరి ఆసుపత్రిలో చేర్చబడి నిన్నరాత్రి కనిపోయెను.

బర్మాపై దాడి

ఒక శత్రునావ పట్టువడెను

న్యూఢిల్లీ, మార్చి 5:— సైనికశాఖ కేంద్రమునుండి ఈ క్రింది ప్రకటన గావింపబడినది:—

మార్చి 3 వ తేదీని మిత్రవిమానాలు రంగూను ప్రాంతములను బాంబుచేసెను. పాబాంగ్ డాంగ్ వంతెనకు నష్టమేర్పడెను. మరికొన్ని విమానాలు అహాలోను గాకులు రైల్వేమార్గాలపై బ్రబ్బతీసెను. మూహాల్ హాగెన్ రైల్వే యంత్రాగారము బాంబుచేయబడెను. అడ్డువచ్చిన శత్రువిమానాలలో రెండు కూల్చబడెను. ఈ పనులకు వెళ్లిన అన్నివిమానాలు భద్రముగా తిరిగి వచ్చెను.

మయూనది ద్వారంలో మన చిన్ననావ యొకటి 5 శత్రు సస్లయినావలను ఎదుర్కొనిపోరాడెను. అప్పుడు ఒక శత్రునావ మన వశమయ్యెను. కొందరు ఖైదీలు దొరికిరి. మనకేమీ నష్టం కలుగలేదు.

ఆర్. ఏ. యఫ్. విమానాలు నిన్నరాత్రి ఆక్యాబును బాంబుచేసెను. అన్ని విమానాలు క్షేమముగా తిరిగివచ్చెను.

బొంబాయికి ఫిలిప్సు రాక

బొంబయి, మార్చి 6:— రూజ్వెల్టు అధ్యక్షుని రాయబారియగు విలియం ఫిలిప్సుగారు నేడు బొంబయి వచ్చిరి. వీరిచుట నాలుగు రోజు లుండి, వర్తక ప్రముఖులను, రాజకీయనాయకులను కలసికొని సంభాషించెదరు.

పోలీసు కాల్పులవల్ల మరణించినవారి సంఖ్య

కలకత్తా, మార్చి 5:— నేడు జరిగిన బెంగాలు అసెంబ్లీ సభలో ప్రధాన మంత్రి ఫజులులు హకు వారి తులు తెలిపిరి.

1942 ఆగస్టునెల నుండి దేశమందంతటను అల్లరులు ప్రారంభమైనవి. అప్పటినుండి నేటివరకును బెంగాలులో పోలీసువారు తుపాకులను కాల్చుటవలన 69 మంది చనిపోయిరి. కలకత్తానగరమున 20 మంది,దినాజుపూరుజిల్లా 4 మంది, మిదునాపూరుజిల్లా కాంటాయి సబుడివిజను 32 మంది. ఈ 69 మందిలోను స్త్రీలు యిద్దరు మాత్రమే."

గాంధి ఆరోగ్యస్థితి

(1-వ పేజి తరువాయి)

వి లేఖరులు వ్రాయుచున్నారు. చిత్తూరులో జనాబ్ బాబాసాహెబుగారి దుకాణము వద్ద మూడు వేలమందికి మిఠాయి పంచిపెట్టబడెను. ఉద్యోగస్థులుమూకవచ్చి ఈప్రసాదములను తీసికొనిరి.

బందరు

మార్చి 4:— మహాత్మాగాంధిగారి ఉపవాస విరామ గౌరవార్థము, నిన్న సాయంకాలము బందరు హరిజన సేవాసంఘము వారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టిరి. కొన్ని దేవాలయములందు అభిషేకములు, పూజలు జరుపబడెను.

